**పత్రికాప్రకటన** **కాకినాడ , ఆగష్టు 2, 2020.**

కరోన వైరస్ సోకి చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సౌకర్యాలు అందే విధంగా పర్యవేక్షణ చేస్తుకన్నట్లు కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

ఆదివారం సాయంత్రం కలక్టర్ మురళీధర్ రెడ్డి కాకినాడ జిజిహెచ్ సూపరింటెండెంట్ యం.రాఘువేంద్రరావు తో కలిసి ఆసుపత్రిలోని కరోన వార్డుల్లో చికిత్స పొందుతున్న వారితో పాటు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ జిల్లా లో కరోన నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కేసుల సంఖ్య పెరుగుతుండడం వలన ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కలక్టర్ జిజిహెచ్ లోని కరోన వార్డుల్లో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలని అడిగి తెల్సుకున్నారు. భోజన సదుపాయం, ఆక్సిజన్ సరఫరా, మందులు అందుతున్న తీరును కలక్టర్ అడిగితెల్సుకున్నారు. అదే విధంగా కరోన పాజిటివ్ కేసులు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవలను అడిగి తెల్సుకున్నారు.

కలక్టర్ తో పాటు ఆర్.యం.ఓ. గిరిధర్ , అదనపు ఏఓ షానవాజ్, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది వున్నారు.

( సమాచార శాఖ చే జారీ )